క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట రూరల్: మండలంలోని మన్నెవారిపల్లి, ఐనోల్ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా ఆయా గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రైతులు, వినియోగదారులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఊర్కొండ: మండలంలోని రాంరెడ్డిపల్లి, బొమ్మరాజు పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనులతో పాటు నర్సరీలను మంగళవారం ఎంపీడీఓ కృష్ణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు నీడ కోసం షెడ్ నెట్, తాగునీరు, ఓఆర్‌ఎస్ పాకెట్లు, మెడికల్ కిట్లను పనిచేసే ప్రదేశంలో ఉంచే బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ నరసింహ, భారతమ్మ, టీఏ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఎల్లయ్య ఉన్నారు.

ఇంటింటి సర్వే ...

పెద్దకొత్తపల్లి: మండలంలోని వేడుకరావుపల్లిలో వైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ ప్రవళిక, డాక్టర్ ప్రదీప్‌లు అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ జీవీ శ్రీనివాస్, హెచ్‌ఈఓ నిరంజన్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నాగర్‌కర్నూల్‌రూరల్: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిన సందర్భంగా మాదిగ జేఏసీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంగూరి జయశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు 42శాతం, మాదిగలకు 9 శాతం చట్టబద్ధత కల్పించడంతో సీఎం రేవంత్ రెడ్డికి మాదిగలు రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌కు సన్మానం

కొల్లాపూర్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియామకం అయిన సందు రమేష్‌ను పట్టణంలో బీజేపీ నాయకులు పార్టీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌గౌడ్, కేతూరి నారాయణ, కాడం శ్రీనివాస్, ధనుంజయ్‌గౌడ్, పురేందర్, భరత్ యాదవ్, ఇమ్రాన్, భాస్కర్ ఉన్నారు.

కల్వకుర్తి రూరల్: బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రెండోసారి పట్టణానికి చెందిన మొగిలి దుర్గాప్రసాద్ నియామకమయ్యారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దుర్గ ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. రాంభూపాల్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, కృష్ణ గౌడ్, శేఖర్ రెడ్డి, వివేకానంద, బాబీ దేవ్, శేఖర్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో సమావేశం

కల్వకుర్తి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డీఓ శ్రీను నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదుతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ల పేర్లు ఇవ్వాలని కోరారు. ఇప్పటివరకు ఉన్న అభ్యంతరాలను రద్దు చేస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తహసీల్దార్ ఇబ్రహీం, కమిషనర్ మహబూబ్ షేక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి, బీసా బాలరాజ్, పరశురాములు, బీజేపీ నాయకులు శేఖర్‌రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన బీరప్ప, మల్లప్ప ఉత్సవాలు

తాడూరు: మండలంలోని పాపగల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన బీరప్ప, మల్లప్ప ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. మూడు రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. కురువ కులస్తులు ర్యాలీ నిర్వహించారు. బండారు చల్లుతూ సందడి చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు బండారు చల్లి ఆశీర్వదిస్తారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాసులు, ఆంజనేయులు, లింగం, మాసయ్య, రామ్‌చంద్రయ్య, అంజన్ కుమార్‌లు పాల్గొన్నారు.



వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



లింగాలలో..



కోడేరులో డీఈఓ రమేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోడేరు: పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈఓ రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇష్టంతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అయనను సన్మానించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, శోభరాణి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

తాడూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల తరుపున ప్యాడ్లు, పెన్నులు, లాంగ్‌స్కేల్ అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ అనిల్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, రమేష్, పద్మాలయ, సత్యనారాయణ, సునీత, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయొద్దు

లింగాల: పరీక్షలు రాసేటప్పుడు సమయాన్ని వృథా చేయొద్దని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పరీక్షల సమయంలో అనుసరించాల్సిన వివిధ అంశాల గురించి అవగాహన కల్పించారు. హెచ్‌ఎం కొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తిభావంతో ప్రశాంతత

వెల్దండ: భక్తిభావంతో ప్రశాంతత కలుగుతుందని జగద్గురువు శంకరాచార్య, స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వామిలు అన్నారు. మంగళవారం మండలంలోని పోషమతండాలో అభయాంజనేయస్వామి దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. హోమంలో పాల్గొన్నారు. హనుమాన్ నామస్మరణంతో మార్మోగింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సంజీవ్‌కుమార్, జక్కుల చిన్నజంగయ్యయాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, నాయకులు కాడురామ్‌నాయక్, అలీ, శంకర్‌నాయక్, టాక్యానాయక్, తండావాసులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జగద్గురువు శంకరాచార్య

ఎమ్మెల్యే కోలుకోవాలని మృత్యుంజయ హోమం

చారకొండ: అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయంలో మంగళవారం సిర్సనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మృత్యుంజయ, అయుష్య హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ఆలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ, ఆనంద్ శర్మ, ఆలయ మేనేజర్ నిరంజన్, తూర్పు నారాయణ నర్సింహరెడ్డి, కల్లు సురేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



సిర్సనగండ్ల దేవాలయంలో హోమం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రత్యేక పూజలు

వంగూరు: అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ త్వరగా కోలుకుని ఆస్పత్రి నుంచి ఇంటికి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మండల కేంద్రంలోని గెల్వలాంబమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్‌గౌడ్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, గఫూర్, శేఖర్, హరినాథ్, సురేష్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

మన్ననూర్: ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని మంగళవారం అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆలయాలల్లో ప్రత్యేక పూజలు చేశారు.

లింగాల: అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోలుకోవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని రామాలయంలో, మండలంలోని అంబట్‌పల్లి ఆంజనేయస్వామి, శివాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల భవనం నిర్మించాలి: ఎమ్మెల్యే



నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరకుందని నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రసంగించారు. 1967లో జిల్లాకేంద్రంలోని నడిబొడ్డున 5ఎకరాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఏర్పాటు చేశారని ప్రస్తుతం కూలిపోయే పరిస్థితి ఉందని విషయాన్ని లిఖితపూర్వకంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. త్వరలోనే నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అతిపెద్ద జిల్లా అయిన నాగర్‌కర్నూల్‌కు టెక్నికల్ కోర్సుకు సంబంధించి కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు.

సారా స్వాధీనం: ఒకరిపై కేసు నమోదు

లింగాల: మండల కేంద్రంలో సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ సీఐ రమణయ్య ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. మండల కేంద్రంలో 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని పార్వం లక్ష్మమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జనార్దన్ తెలిపారు. అంతకుముందు మండలంలోని జీల్గుపల్లి, తెలకపల్లి మండలం బొప్పల్లిలో సారాపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తెలకపల్లి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని గౌరారం గేట్ వద్ద ఎస్ఆర్‌ఓ సమాచారం మేరకు కానిస్టేబుల్ బాలకృష్ణ ఆన్‌లైన్ బుకింగ్ ఇసుక వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమతి లేని రెండు ట్రాక్టర్లను గుర్తించారు. డ్రైవర్ వడ్డెమాను నాగులు, మంతటి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ చికొండ్ర నాగయ్యలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

మన్ననూర్: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థినులకు కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ ఆధ్వర్యంలో మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపారాణి సమక్షంలో 300 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలతో పాటు హిమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 27 మంది బాలికలకు కంటిలో సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి అద్దాలతో పాటూ ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ పరమేష్, డాక్టర్ మంగ, ఫార్మసిస్టు రాజు ఏఎన్‌ఎం రేణమ్మ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండకుండా చర్యలు

తిమ్మాజిపేట: వేసవికాలంలో మొక్కలు ఎండకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని మన్యనాయక్ తండా సమీపంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలను మంగళవారం ఆమె పరిశీలించారు. మొక్కలకు తప్పనిసరిగా నీటిని పట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.



ఇంటి వద్దకే భద్రాది రాముడి తలంబ్రాలు

కొల్లాపూర్: శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలను ఆర్టీసీ సంస్థ ద్వారా భక్తులకు అందజేయనున్నట్లు కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమాశంకర్ వెల్లడించారు. శ్రీరాముని తలంబ్రాలు కావాల్సిన భక్తులు ఆర్టీసీ కార్గో కౌంటర్‌లో రూ.151 చెల్లించి పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్గో సర్వీసు ద్వారా తలంబ్రాలకు భక్తుల ఇళ్ల వద్దకు చేరుస్తామన్నారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9154298611కు ఫోన్ చేయాలని కోరారు.

బీసీ బిల్లు ఆమోదాన్ని స్వాగతిస్తున్నాం



కల్వకుర్తి రూరల్: దశాబ్దాలుగా విద్య, రాజకీయంగా, ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రూపొందించిన బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నియోజకవర్గ కన్వీనర్ మేకల రాజేందర్ అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎంఐఎం పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా రిజర్వేషన్ల శాతాన్ని 60 పెంచి బీసీలకు న్యాయం చేయాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోపాల్, ముఖ్య సలహాదారుడు సదానందం గౌడ్, జంగయ్య, రమేష్ చారి, భానుచందర్, భాస్కర్ పాల్గొన్నారు.

42శాతం రిజర్వేషన్ చారిత్రకనిర్ణయం

నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో చట్టబద్ధత కల్పించడం చారిత్రక నిర్ణయమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్‌లు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లక్ష్మణచారి భవనంలో జరిగిన డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పట్టణాల్లో కులం పేరు చెబితే ఇళ్లు కిరాయికి ఇచ్చే పరిస్థితి లేదని ఆరోపించారు. ప్రతి మంగళవారం పున్నయ్య సిఫార్సు ప్రకారం గ్రామాల్లో అంటరానితనం నిర్మూలన కార్యక్రమాలు, ప్రతి నెల చివరి రోజున పౌరహక్కుల దినం నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి, ఉపాధ్యక్షుడు శివకుమార్, నాయకులు కొత్ర బాలు, బండి శ్రీను, వెంకటయ్య, కృష్ణయ్య, నాగవని, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో సీఎం ప్రకటన హర్షణీయం

మన్ననూర్: చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను పెద్ద హబ్‌గా మార్చి పొట్టి శ్రీరాములు పేరు, అదేవిధంగా బలక్‌మ్‌పేట్ నేచర్ క్యూర్ ఆస్పత్రికి మాజీ ముఖ్యమంత్రి రోశయ్య పేర్లు పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్యనారాయణ, వెంకటరమణ, రమేష్, నరేష్, భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

తాడూరు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. మంగళవారం వాటరింగ్ డే సందర్భంగా మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించి రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీటిని అందించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను రక్షించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్టు

వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల నుంచి అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, నాయకులు ప్రసాద్, నిరంజన్, అశోక్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

ఓయూలో ఆంక్షలు ఎత్తేయాలని..

కల్వకుర్తి రూరల్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడిని తరలిస్తారని ముందస్తు సమాచారంతో మంగళవారం బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మండల అధ్యక్షుడు గణేష్, కిషోర్, రామకృష్ణ, నాగరాజులను పోలీసులు బైండోవర్ చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

చారకొండ: ఓయూలో విద్యార్థులు ఎలాంటి నిరసనలు, ధర్నాలు దీక్షలు చేయొద్దని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర బీఆర్ఎస్‌వీ నాయకులు ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులను ఎస్ఐ శంషోద్దిన్ ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. మండల యూత్ ప్రసిడెంట్ చండీశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్, నాయకులు మధు, కృష్ణ ఉన్నారు.



బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్న కల్వకుర్తి పోలీసులు

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్: ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ధర్నాలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎత్తేయాలని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాసు, బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు డి.శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పీజీ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట నిరసన చేపట్టారు. ఆంక్షలు ఎత్తివేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు, భూమి లేని వారికి భూమి ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పేదలు చేపట్టిన రిలే నిరహార దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అర్హులను గుర్తించి భూమి పంపిణీ చేయాలని కోరారు. హనుమంతు, తిమ్మస్వామి, ఎల్లగౌడ్, రామస్వామి, చిట్టెమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్ కౌటిల్యకు ప్రతిభా పురస్కారం

బిజినేపల్లి: విద్యా సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన పాలెం గ్రామానికి చెందిన అధ్యాపకుడు ప్రతాప్ కౌటిల్యకు సిద్ధ లింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం మహోత్సవాన్ని పురస్కరించుకుని తృతీయ సిద్ధ లింగమహాస్వామి వారి స్మారక పురస్కారాన్ని లింగేశ్వర స్వామి మంగళవారం అందజేశారు. పాలెం డిగ్రీ కళాశాలకు చెందిన బయో కెమిస్ట్రీ అధ్యాపకుడు ప్రతాప్ కౌటిల్య వివిధ సేవలకు ప్రతిభా పురస్కారం దక్కింది.

పోలేపల్లిలో వైద్య శిబిరం

వెల్దండ: మండలంలోని పోతేపల్లిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ మల్టీపుల్ ఏరియాలీడర్ కోఆర్డినేటర్ సందడి నరేందర్‌రెడ్డి, పీడీజీ లయన్ జి. చెన్నకిషన్‌రెడ్డిలు ప్రారంభించారు. శిబిరంలో 686 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 21మంది కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించినట్లు తెలిపారు. అవసరమైన వారికి మధుమేహ వ్యాధికి సంబంధించిన మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు దామోదర్ రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శివరాం, సంపత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్, లయన్స్‌క్లబ్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు, వెంకటేశ్వర్లుగౌడ్, లక్ష్మారెడ్డి, నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పీఆర్‌ఓ పాషా, తదితరులు ఉన్నారు.

యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీ లేకపోవడంతో ఉన్నత విద్యకు విద్యార్థులు దూరమవుతున్నారన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, కార్తిక్, రాజేష్, ఎండీ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

తెలకపల్లి: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఎదుట మంగళవారం పశువుల సంత వేలం పాట నిర్వహించారు. అధికారులు పశువుల సంతను రూ.75 లక్షలకు వేలంపాట నిర్ణయించగా స్థానికుడైన అఖిల్ కుమార్ రూ.45 లక్షల వరకు వేలం పాట పాడాడు. తైబజార్ అధికారులు రూ.7 లక్షలకు వేలం నిర్ణయించగా బాలస్వామిగౌడ్ రూ.4.50 లక్షలకు, బస్టాండ్ సమీపంలో ఉన్న దుకాణాలకు రూ.40 వేలు వేలం నిర్ణయించగా చోటే మియ్య రూ.10 వేలకు మాత్రమే పాట పాడారు. పశువుల సంత, తైబజార్, దుకాణాలు వేలంలో అధికారులు నిర్ణయించిన ధర కంటే తక్కువగా వేలంపాట పాడటంతో అధికారులు వాయిదా వేశారు. ఈ నెల 21 మళ్లీ వేలంపాట నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో తెలకపల్లి ప్రత్యేకాధికారి ఎంపీఓ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

బల్మూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఎస్ఐ రమాదేవి ప్రారంభించారు.

జాతీయ పతాకానికి అవమానం



బిజినేపల్లి: మండలంలోని వట్టెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ పతాకానికి అవమానం జరిగింది. పాఠశాలకు సంబంధించిన పాత గదులను కూల్చి నూతనంగా గదులను నిర్మిస్తున్నారు. గతంలో దాతలు బహూకరించిన 100 మీటర్ల జాతీయ పతాకాన్ని తరగతుల కోసం అని పరదాగా ఏర్పాటు చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ విషయమై మండల విద్యాధికారి రఘునందన్‌రావు వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం

కల్వకుర్తి రూరల్: రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరంలాంటిదని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ.6 వేల కోట్ల రూపాయలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం ప్రారంభించిందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను విస్మరించిందని ఆరోపించారు. సీఎంకు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రులకు కృతజ్ఞతలు చెప్పారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

వెల్దండ: ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నాగర్‌కర్నూల్‌రూరల్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను, సీఐటీయూ నాయకులను అక్రమంగా అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజా ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 48 గంటల ధర్నాలో భాగంగా మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ ముట్టడించగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానంతో అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందన్నారు. వర్ధం పర్వతాలు, సహాయ కార్యదర్శి రామయ్య, అశోక్, తారాసింగ్, కందికొండ గీత, నాగపూర్ మధు, అంగన్‌వాడీ కార్యకర్తలు చంద్రకళ, ప్రభావతి, రజియా, సుచిత్ర, జయమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు